**పత్రికాప్రకటన** **కాకినాడ , మార్చి 27, 2020.**

సామాజిక మాధ్యమాల్లో కరోన వైరస్ పై ప్రసారమవుతున్న అసత్యాల గురించి ప్రజలు నమ్మరాదని జిల్లా కలక్టక్ డి.మురళీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలక్టర్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులు ఆయనను కలిసి నప్పుడు సామాజిక మాధ్యమాలలో వస్తున్న అవాస్తవాలను కలక్టర్ ఖండించారు. ప్రజలు ఈ అవాస్తవాలను నమ్మరాదన్నారు. ప్రతీ రోజు కరోన పై జిల్లా యంత్రాంగం హెల్త్ బులిటెన్ ను పాత్రికేయులకు విడుదలచేయడం జరుగుచున్నదన్నారు. వాస్తవాలను ప్రజలు గ్రహించాలని కలక్టర్ కోరారు. వివిధ సంస్థల వారు నిరుపేదలకు భోజనాలు అందించడానికి ముందుకు వస్తున్నారని, అయితే శానిటేషన్ పై జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. తిన్నా తరువాత ప్యాకింగ్ లను ఎక్కడపడితే అక్కడ రోడ్ల పై విసిరి వేయరాదని, ఆహారం తినేటప్పుడు చేతులు సబ్బుతో కడుగుకోవాలన్నారు. అదే విధంగా కొంత మంది రోడ్లపై తిరుగుచున్న పశువులకు ఆహారాన్ని అందించడం జరుగుచున్నదని, అయితే వారందరూ ఉ. 6 గంటల మ. 1 గంట వరకు మాత్రమే చేయాలన్నారు. తరువాత జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మరియు జాయింట్ కలక్టర్ లక్ష్మిశ తెలంగాణా నుండి వచ్చి జే.ఎన్.టి.యు. ఇండోర్ స్టేడియంలో ఉన్న గదుల్లో ఉన్న వారిని పరామర్శించడం జరిగింది.

కలక్టర్ వెంట కాకినాడ ఆర్.డి.ఓ.చిన్ని కృష్ణ, తదితరులు ఉన్నారు.

తరువాత జిల్లా కలక్టర్, జాయింట్ కలక్టర్ రిలయన్స్ రిటైల్ షాపును సందర్శించారు. రిలయన్స్ వారు ప్రజలు ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకున్న సరుకుల సరఫరా గురించి సంబంధిత వారిని అడిగి తెల్సుకున్నారు. అదే విధంగా సరుకులు ఉంచిన ట్రేలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టర్ లక్ష్మిశ మాట్లాడుతూ జిల్లా కలక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా పెద్ద మున్సిపాలిటీల్లో లాక్ డౌన్ కారణంగా డిమార్ట్, రిలయన్స్, స్పెన్సార్, బెస్ట్ ప్రైస్ వంటి మాల్స్ ద్వారా ప్రజలకు నిత్యావసర సరుకులు డోర్ డెలివరీ ద్వారా ఈ రోజు నుండి ప్రరంభించడం జరిగిందన్నారు. దీని వలన ప్రజలు రోడ్ల పై రాకుండా తమ కు కావలసిన సరుకులను డోర్ డెలివరీ ద్వారా తీసుకుని, సంబంధిత మాల్స్ వారికి డబ్బు చెల్లిస్తే సరిపోతుందన్నారు. నిత్యావసర సరుకులు జిల్లాకు సరిపోయినవన్ని ఉన్నాయని తెలిపారు. చిన్న గ్రామాల్లోకూడా డోర్ డెలివరీ ద్వారా సరుకులు అందించేలా మాల్స్ వారు కృషిచేయాలని జాయింట్ కలక్టర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన వాల్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

( సమాచార శాఖ చే జారీ )